# పత్రికా ప్రకటన

## విఎంఆర్డిఏ గ్రీవెన్స్ కు నాలుగు దరఖాస్తులు

## వారంలోగా తీసుకున్న చర్యలను తెలియజేస్తాం

విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, సెప్టెంబర్ 30: ప్రతి సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్ కు ఈ సోమవారం నాలుగు దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తుల పై వారం లోగా చర్యలను తెలియజేస్తామని కమిషనర్ దరఖాస్తుదారులతో తెలిపారు. అందుకున్న దరఖాస్తులను సంబంధిత విభాగాధికారులకు అందజేస్తు వారం లోగా సమాధానాలను ఇవ్వాలని సూచించారు.

మిధిలాపూరి లే ఔట్ వద్ద సర్వే నెంబర్ 262/281 నందు లే ఔట్ అనుమతి 1994 లో ఇచ్చారని, అందులో 2 ప్లాట్లకు అనుమతి కాలేదని, అదే విధంగా భూ మార్పిడి చేయాలని షిప్ యార్డ్ సొసైటి అధ్యక్షులు పి.వి.రమణ రావు దరఖాస్తు చేశారు. వారం లోగా చర్యలు తీసుకోవాలని చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్ కు సూచించారు. ఆనందపురం మండలం మామిడివలస సర్వే నెంబర్.51 లో శుభగృహ వారు వేసిన లే ఔట్ సెటిల్ మెంట్ వ్యవహారం పై కోర్ట్ లో వేశామని, ఆ లే ఔట్ క్రయ విక్రయాలను నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేయగా వారికి వెంటనే నోటిస్ జారీ చేయాలని సూచించారు. గోపాలపట్నం బంక్ నుండి సింహాచలం వరకు గల రోడ్ ను 200 అడుగుల మాస్టర్ ప్లాన్ నందు చేర్చరని, ఐతే అందు లో సగం రోడ్ వరకు 100 అడుగులు ఉండగా, మిగిలిన దాన్ని 200 అడుగుల మాస్టర్ ప్లాన్ లో చేర్చడం జరిగిందని, ఇళ్ళు నిర్మించుకోవాలని ప్లాన్ కోసం వెళితే మా స్థలం లో కొంతభాగం జీవీఎంసీ కి మార్టగజ్ చేయాలంటున్నారని , 200 అడుగుల మాస్టర్ ప్లాన్ నుండి ఈ రహదారిని తొలగించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ దరఖాస్తును పరిశీలించి 200 అడుగుల రోడ్ అవసరంలేదనుకుంటే మాస్టర్ ప్లాన్ నుండి డీనోటిఫై చేయాలని సి యు.పి సురేశ్ కు సూచించారు. వుడా రోడ్ వేశాక 30 ఏళ్లగా నష్టపరిహారం చెల్లించలేదని, నష్ట పరిహారం కోసం బెహ్రా భాస్కర రావు దరఖాస్తు చేశారు.

ఈ గ్రీవెన్స్ నందు సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి రాజు, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, పిఓ తదితరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ